జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 24-4-2025 పేజీలు : 11

మే 20న సార్వత్రిక సమ్మెను

# జయప్రదం చేయండి

- దుష్ప్రచారాలను నమ్మకండి - ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




6




# ఆటలతో ఆనందం

పుస్తకాలతో కుస్తీ పట్టిన పిల్లలు సెలవుల మూడ్‌లోకి వెళ్లారు. గురువారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలల్లో 2024-2025 సంవత్సరానికి సంబంధించిన ప్రొగెస్ కార్డులు అందజేశారు. విద్యా సంవత్సరం ముగిసిపోవడంతో చిన్నారులు వేసవి సెలవుల్లో ఉల్లాసంగా గడిపేందుకు ప్లాన్‌లు చేసుకున్నారు. ఇప్పటికే ఇంటర్ ఫలితాలు వచ్చాయి. మరోవారం రోజుల్లో పదో తరగతి పరీక్ష ఫలితాలు కూడా రానున్నాయి. పిల్లల విద్యా ప్రణాళికలతో తల్లిదండ్రులు నిమగ్నమైతే, పిల్లలు మాత్రం ఆటల సందడిలో మునిగిపోనున్నారు.

6 లో..

- నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు - జోరుగా పిల్లల ఆట సామగ్రి కొనుగోలు - పాఠశాలల్లో ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ



5 లో..

## తీవ్ర కాలేయ వ్యాధిగ్రస్త సింగరేణి కార్మికులకు

# సగం వేతనం,ప్రత్యేక సెలవు

ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం

## భూ భారతి చట్టంపై సందేహాల

# నివృత్తికి కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- మంథని  మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన



భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మిగతా 5లో...

# సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ

**గోదావరిఖని , ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా విద్యకు అంకితమై 5దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. 1975లో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల,గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలోసింగరేణిమహిళా కళాశాలను ప్రారంభమైందని,ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాకుండా సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలోచదివినఅనేకమందిడాక్టర్లుగా,ప్రొఫెసర్లుగా,ఉద్యోగుల ుస్థిరపడ్డారన్నారు.అప్పటినుంచిఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాలగా,పీజీ కళాశాలగా కూడా ఎదిగిందన్నారు.ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉందన్నారు.సుమారు 2వేల మంది ఈ కళాశాలలో




చదువుతున్నారని,హాస్టల్ వసతి,క్రీడా మైదానాలు,మంచి ప్రయోగశాలలు,ఆడిటోరియం వంటిఅత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడఉన్నాయన్నారు.ఈకళాశాలకాకతీయయూనివర్సిటీస్థాయిల ోచదువులోనూ,క్రీడల్లోనూఅగ్రస్థానంలోనిలున్నా వస్తోందన్నారు.గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునావివిధరకాలకార్యక్రమాలునిర్వహిస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలోడైరెక్టర్(ఆపరేషన్స్)ఎల్వీ సూర్యనారాయణ,డైరెక్టర్ (పి.పి అండ్ పా) కె.వెంకటేశ్వర్లు,సిపిపి ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తల్లితండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

**-ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి**



**ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 23:** పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి చూడాలని పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తల్లితండ్రులకు సూచించారు.బుధవారం నుండి పాఠశాలలకు వేసవి సెలవులు సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు జాగ్రత్తగా తెలియజేశారు. పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి.. అవసరమైతే ఈత నేర్పించాలి అంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండనీ సూచించారు. మైనర్ పిల్లలకు మోటార్సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి. మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. చేడు స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి. సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి. సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ గారు తల్లితండ్రులకు సూచించారు. ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు



**ముత్తారం,ఏప్రిల్, 24(ప్రజా జ్యోతి):** మండల కేంద్రానికి చెందిన రాపెల్లి భవాని-శ్రీకాంత్,రంగయ్యపల్లె గ్రామానికి చెందిన సోషల్ మీడియా ఇన్చార్జ్ సోమిశెట్టి నరేష్-అభిజ్ఞ దంపతుల వివాహానికి యువ నాయకులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా,కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చం రావు, దాసరి చంద్రమౌళి, బాలస్వామి రాజు గౌడ్ మండల సోషల్ ఇన్చార్జి కోల విజయ్ గౌడ్, డాక్టర్ శంకర్, డాక్టర్ చారి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని,కేంద్ర హెూం మంత్రి రాజీనామా చేయాలి

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని , ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం కాశ్మీర్ లో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు.తీవ్రవాదులు విచక్షణా రహితంగా సామాన్య ప్రజలపై కాల్పులు జరపడం దుర్మార్గమన్నారు.వారి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.ఇంటెలిజెన్స్ ఇంటెలిజెన్స్ వైఫల్యం,ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ కేంద్రం నిర్లక్ష్యం కారణంగా ఘటన జరిగిందన్నారు.మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు భద్రతా చర్యలు చేపట్టాలని రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.విలేకరులఈసమావేశంలోనాయకులు కాల్వ లింగస్వామి,బొంతల రాజేష్,మహంకాళిస్వామి, తిప్పారపుశ్రీనివాస్,ముస్తఫా,గట్లరమేష్,సతీష్,విజయ్ పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

**ఆలయాల అభివృద్ధికి కృషి చేసిన రూప దేవి దంపతులకు గ్రామస్తుల కృతజ్ఞతలు.**

**అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్న రూపా దేవి దంపతులు.**



**చిగురుమామిడి ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయంలో గ్రామ మొట్టమొదటి సర్పంచ్ నర్ర వెంకట నరసింహారెడ్డి కూతురు గుంటుక రూపాదేవి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమారులు నర్రా రామేశ్వర్ రెడ్డి,నర్రా నాగేశ్వర్ రెడ్డిలు బుధవారం పోచమ్మ తల్లికి,మహంకాలమ్మకు,దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు చేసి నైవేద్యం సమర్పించారు.గ్రామదేవతల ఆశీర్వాదంతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి మాట్లాడుతు మాజీ సర్పంచ్ వెంకట నరసింహారెడ్డి కూతురు గుంటుక రూప దేవి రవీందర్ రెడ్డి దంపతులు పోచమ్మ తల్లి ఆలయం,దుర్గమ్మ తల్లి ఆలయం,మహంకాళమ్మ ఆలయం అభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చించి తమ సొంత ఖర్చులతో అన్ని వసతులు కల్పిస్తూ ఆలయాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు.పోచమ్మ తల్లి దీవెనలు గుంటుక రూప దేవి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులపై,గ్రామస్తులపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. రామంచ గ్రామాభివృద్ధిలో మాజీసర్పంచ్ కుటుంబ సభ్యులు భాగస్వామ్యం కావటం,వారి పనితీరును గ్రామస్తులుఅభినందించారుఈకార్యక్రమంలోగ్రామస్తులువంటకాలసంపత్ెడ్డి,సిద్దెంకీరాయమల్లు,దొబ్బల బాబు,తదితరులు ఉన్నారు.

# జ్యోతి హై స్కూల్లో ప్రపంచ పుస్తకాల దినోత్సవం

**-పుస్తకం ఒక నేస్తం**



**జగిత్యాల,ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ లో బుధవారం రోజున నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే లో పుస్తక దినోత్సవం గురించి చిన్నారి వశిష్ట మాట్లాడుతూ తలదించి పుస్తకాన్ని చదివితే.తల ఎత్తుకునేలా చేస్తుంది.పుస్తకంఒక మంచి నేస్తం.ఊసులాడానికి కొందరికి విజ్ఞానాన్ని సంపాదించడానికి కొందరికి సహాయం పడుతుంది. అని మా ప్రతినిదితో చిన్నారి తెలిపింది.

# ఖని లో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం



**గోదావరిఖని , ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** కాశ్మీర్ లో తీవ్రవాదుల దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.నిరసనగా బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్,నాయకులు మహంకాళి స్వామి మాట్లాడుతూ లష్కరేతోయిబా ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహాగంవ్ వద్ద టూరిస్టులపై దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన యావత్ భారత దేశాన్ని కలిచి వేసిందన్నారు.ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందన దానికి ఈ ఘటన నిదర్శనమన్నారు.దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగే ముందు ఇలాంటి దాడులు జరుగుతుంటాయ న్నారు.ఎన్నికల దృష్టి మళ్ళించి తిరిగి తామే బాధ్యతవహిస్తున్నం అని అబద్ధాలు చెప్పడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.యూత్ కాంగ్రెస్ కార్పోరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలోజరిగినఈకార్యక్రమంలోనాయకులుకాల్వలింగస్వామి ,మదరబోయిన రవికుమార్,దీటీ బాలరాజు,తిప్పరవు శ్రీనివాస్,గట్లరమేష్,ముస్తఫా,పెద్దెల్లిప్రకాశ్,సింహాచలం,దూళికట్ట సతీష్,బొంద్రం రాజిరెడ్డి,బాబు మియా,గడ్డ శ్రీనివాస్,సాంబమూర్తి,బండి రాము,మొహిద్ సన్నీ,గుండేటి శంకర్,ఫజల్,నాజిముద్దీన్,పెరుక జ్యోతి, కుడిదుల శివ,దాసరి విజయ్,మెంటం ఉదయ్ పాల్గొన్నారు.

# భూభారతి కొత్త చట్టంతో రైతుల సమస్యకు పరిష్కారం: జిల్లా కలెక్టర్



**చొప్పదండి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** పాత ధరణి చట్టంలో రెవెన్యూ అధికారులు ఎవరు ఏ బాధ్యత నిర్వహించాలో తెలియని గందరగోళ పరిస్థితి ఉండేదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండిలో బుధవారం భూభారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న లోపాలన్నీ సరిదిద్దుతూ కొత్త భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ప్రజావాణిలో సైతం ధరణికి సంబంధించి సమస్యలపై దరఖాస్తులు ఎక్కువ వచ్చేవని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలన్నింటికీ కొత్త భూభారతి చట్టం పరిష్కార మార్గం చూపుతుందని అన్నారు. చట్టంతోపాటు రూల్స్ రావడం చాలా అరుదైన విషయమని,భూ భారతి రూల్స్ తో రైతులకు మేలు చేయవచ్చని చెప్పారు. ధరణిలో పొరపాట్ల వల్ల కోర్టుకు వెళ్తే తప్ప పరిష్కారం ఉండేది కాదని, కానీ నేడు అత్యధిక సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కరించవచ్చని కలెక్టర్ చెప్పారు. భూ సమస్యల పై తాహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్, భూ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ పి. నవీన్ కుమార్, ఏవో వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం పనులను అడ్డుకున్న గ్రామపంచాయతీ అధికారులు

**50ఏండ్లుగా అక్కడే నివాసం ఉంటున్నామంటూ మాస్టిన్ కులస్తుల ఆవేదన**

**మంత్రి పొన్నం ప్రభాకర్ తమకు న్యాయం చేయాలంటూ వేడుకోలు**



**చిగురుమామిడి ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని దర్శనం రాజశేఖర్ అనే యువకుడి ఇంటి నిర్మాణం పనులను గ్రామపంచాయతీ అధికారులు అడ్డుకుంటున్నారని,తమకు న్యాయం చేయాలని మాస్టిన్ కులస్తులు ప్రభుత్వాన్ని,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నారు.బుధవారం రామంచ గ్రామంలో మాస్టన్ కులస్తులు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని మాస్టిన్ కాలనీలో దర్శనం రాజశేఖర్ అనే యువకుడు గతంలో ఉన్న ఇంటి స్థలంలో మళ్లీ నూతనంగా చిన్నపాటి ఇల్లును నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తుండగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి తమ పనులను అడ్డుకొని ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఎలాంటి ఆస్తిపాస్తులు భూమి జాగలు లేని తాము గతంలో ఉన్న ఇంటి స్థానంలోనే ఇంటిని నిర్మించుకుంటున్నామని,అట్టి ఇల్లుకు ఇంటి పన్ను,నల్ల పన్ను, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.33ఫీట్ల రోడ్డు వెడల్పు అవుతుందన్న కారణంగా తమ ఇంటి నిర్మాణ పనులు అడ్డుకోవడం చాలా బాధాకరమని,ప్రస్తుతానికి తమ కుటుంబ సభ్యులతో ఎక్కడ నివసించేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.50సంవత్సరాలుగా తమ తాతల కాలం నుండి ప్రభుత్వం తమకు ఇచ్చిన స్థలంలో నివాసం ఉంటూ జీవిస్తున్నామని చెప్పారు. ప్రతిసారి అధికారులు తమ కాలనీకి వచ్చి తమను బాయఆందోళననకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఎక్కడ కూడా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా,కేవలం తమపై మాత్రమే అధికారులు వింత ధోరణి చూపిస్తున్నారని మాస్టిన్ కులస్తులు దర్శనం చిన్న స్వామి, పెద్ద స్వామి,సారయ్య,నల్లగొండ,సహదేవ్,రవి,సంజీ నరసింహ,కాశీం,రాజేందర్ లు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం దాదాపు 15మందికి ఇండ్ల ఇవ్వాల్సి ఉందని మంత్రి పొన్న ప్రభాకర్ తమపై దృష్టి సారించి తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఇట్టి విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మిని వివరణ కోరగా రాజశేఖర్



అనే యువకుడు రోడ్డుపైకి వచ్చి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని,రోడ్డు నిర్మాణం చేపడితే బాధితుడు నష్టపోయే ప్రమాదం ఉందని,అందుకే నిర్మాణం పనులను అడ్డుకొని నోటీసులు అందజేశామని చెప్పారు.గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ కార్యదర్శి వివరించారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే డా"సంజయ్ కుమార్ తో కలిసి పని చేస్తా

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఏజాజ్**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాయకత్వాన్ని నమ్ముతున్న ప్రజలు, నాయకులు**


**అల్లిపూర్ గ్రామానికి సిసి రోడ్లు మంజూరు విషయంలో అల్లిపూర్ అభివృద్ధి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో అవుతుంది**



**జగిత్యాల అర్బన్,ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):** జగిత్యాల రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఏజాజ్ బుధవారం రోజు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీ వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఏజాజ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో సేవ చేసిన జీవన్ రెడ్డి నాయకత్వంలో పార్టీలో ఏలాంటి గుర్తింపు దక్కలేదు. జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి జగిత్యాల నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేస్తున్నారు. అల్లీపూర్ గ్రామంలో ప్రత్యేక నిధులు మంజూరు చేసి దాదాపు 50 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఇప్పటి నుండి నేను కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మాజీ కో అప్షన్ మెంబర్ యం.ఏ. మోహీద్, జహంగీర్, నరేష్ పాల్గొన్నారు.

# మురుగు నీరు చేరి ఇబ్బందులు

**-మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు**



**చొప్పదండి ,ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి):** అండర్ డ్రైనేజీ పైపులు వేయకుండా అర్థాంతరంగ వదిలేయడంతో తమ ఇంటి ముందు మురుగునీరు చేరి ఇబ్బందులకుగురవుతున్నామని చొప్పదండి మున్సిపాలిటీ ఒకటో వార్డు సంతోష్ నగర్ కు చెందిన బుర్ర శ్రీనివాస్ బుధవారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. రెండు నెలల కిందట అండర్ డ్రైనేజీ పనుల నిమిత్తం తమ ఇంటి ముందు రోడ్డు తవ్వారని పేర్కొన్నారు. అయితే పైపులు వేసి పెద్ద లైనుకు కలపకుండా వదిలివేయడంతో మురుగునీరు చేరి ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# 11 లక్షల 94 వేల 180 రూపాయల అక్రమ ఆర్ఆర్ ప్యాకేజ్ సొమ్ము రికవరీ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 23:** పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి నిర్వహించిన భూసేకరణలో జరిగిన అక్రమ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపుల నుంచి 11 లక్షల 94 వేల 180 రూపాయల సోమ్ము రికవరీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని (మంగళం పల్లి గ్రామం ) నందు గతంలో సింగరేణి కొరకు జరిగిన భూసేకరణ లో మరణించిన వారి పేరు పై మంజూరైన ఆర్%ఽ% ఆర్ ప్యాకేజి నిధులు 11 లక్షల 94 వేల 180 రూపాయలను అక్రమాలకు పాల్పడి, నకిలీ రికార్డు సృష్టించి తప్పుడు గుర్తింపు పత్రాలను ఉపయోగించి బ్యాంక్ ఖాతాను ప్రారంభించి, చట్ట విరుద్ధంగా తీసుకున్నారని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తేల్చిందని, వీరు అందించిన నివేదిక ప్రకారం ఆ సోమ్ము రికవరి వసూలు చేశామని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నివేదిక ప్రకారం అక్రమాలకు పాల్పడిన కల్వల సునీల్ కుమార్, కల్వవిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ల అనిల్ కుమార్, కల్వల విలీషా, కనుకుంట్ల శ్రీనివాస్, కూర్ర రాజేందర్, మోడీ శ్రీనివాస్



పై మంథని రెవిన్యూ డివిజన్ అధికారి గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ భారతి చట్టం పై సందేహాల నివృత్తికి కృషి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం**

**- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**- మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –23:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు



సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పై మహిళలు శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్

**చొప్పదండి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** ఇల్లాలు బాగుంటేనే ఇల్లు



బాగుంటుందని, స్త్రీలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండిలో బుధవారం నిర్వహించిన పోషణ పక్షం (పోషణ్ పక్వాడ) కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం బాగుంటేనే పిల్లల ఆరోగ్యం బాగుంటుం దని, తద్వారా కుటుంబం బాగుంటుందని అన్నారు. పిల్లలను పౌష్టికాహారం,ప్రి ఎడ్యుకేషన్ నిమిత్తం అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం లో టెస్టులు చేయించుకోవాలని తెలిపారు. ముందస్తు టెస్టుల ద్వారా శరీరంలో రుగ్మతలు బయటపడతాయని, తగిన చికిత్సలు చేయించుకోవచ్చని అన్నారు. ఆరు నెలలకు ఒకసారి ఫుల్ బాడీ చెకప్ చేయించుకోవాలని సూచించారు. అనంతరం వంటల పోటీలు, గర్భిణీలకు సీమంతం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తన, ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగరాణి, సూపర్వైజర్ శశి కిరణ్మయి, అంగన్వాడి టీచర్లు, తాహసిల్దార్ నవీన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం వేధింపులకు వివాహిత బలి

**కొడిమ్యాల,ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):**కట్టుకున్న భర్తతో పాటు మామ



పుట్టింటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధింపులకు గురిచేయడంతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. బుగ్గారం మండలానికి చెందిన జమున (26) ను కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రాహుల్ తో గత సంవత్సరం మార్చిలో వివాహం జరిగింది.ఆరు నెలల నుండి భర్త రాహుల్ తో పాటు అతని తండ్రి పుట్టింటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలంటూ జమునను తరచూ వేధింపులకు గురి చేసేవారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన జమున 21న సాయంత్రం ఆరు గంటల సమయంలో కొడిమ్యాలలోని అత్తగారింట్లో ఫినాయిల్ తాగి,చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించడం జరిగింది.చికిత్స పొందుతూ 22న సాయంత్రం ఎనిమిది గంటలకు జమున మరణించిందని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సందీప్ తెలిపారు.

# తీవ్ర కాలేయ వ్యాధిగ్రస్త సింగరేణి కార్మికులకు సగం వేతనం,ప్రత్యేక సెలవు

**ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం**

**గోదావరిఖని,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** తీవ్ర కాలేయ వ్యాధిగ్రస్త సింగరేణి



కార్మికులకు సగం వేతనం తో కూడిన ప్రత్యేక సెలవును యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ సి అండ్ ఎం డి ఎన్ .బలరాం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధిని చేర్చినట్లు వెల్లడించారు.ఇప్పటి వరకు ఈ వెసులుబాటునుఏడతీవ్రవ్యాధులకు.మాత్రమేవర్తింపచేశామని,గుండజబ్బు, క్షయ,క్యాన్సర్,కుష్టు,పక్షవాతం,మూత్ర కోశ వ్యాధులు,ఎయిడ్స్,మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నామని,ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు,తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని,వ్యాధి నయమై,విధులకు ఫిట్ అయ్యేంతవరకు 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్ డి ఏ లో 50 శాతం ) చెల్లించవచ్చని పేర్కొన్నారు.

# ఆటలతో ఆనందం..

**- నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు - జోరుగా పిల్లల ఆట సామగ్రి కొనుగోలు**

**- పాఠశాలల్లో ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ - జిల్లాలో 74,626 మంది విద్యార్థులు**




**సిరిసిల్ల :**
పుస్తకాలతో కుస్తీ పట్టిన పిల్లలు సెలవుల మూడ్‌లోకి వెళ్లారు. గురువారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలల్లో 2024-2025 సంవత్సరానికి సంబంధించిన ప్రొగెస్ కార్డులు అందజేశారు. విద్యా సంవత్సరం ముగిసిపోవడంతో చిన్నారులు వేసవి సెలవుల్లో ఉల్లాసంగా గడిపేందుకు ప్లాన్‌లు చేసుకున్నారు. ఇప్పటికే ఇంటర్ ఫలితాలు వచ్చాయి. మరోవారం రోజుల్లో పదో తరగతి పరీక్ష ఫలితాలు కూడా రానున్నాయి. పిల్లల విద్యా ప్రణాళికలతో తల్లిదండ్రులు నిమగ్నమైతే, పిల్లలు మాత్రం ఆటల సందడిలో మునిగిపోనున్నారు. కొన్ని పాఠశాలల్లో ఉచిత సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సంవత్సరం పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు ఎదురుచూస్తున్న సెలవుల గురువారం నుంచి మొదలు కానున్నాయి. జూన్ 12వరకు పిల్లలకు ఆటవిడుపుగా మారనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 655 పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ, జడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ, టీఎస్‌ఎంఎస్, డీఎన్‌టీ, ఎంపీపీఎస్, ఎంపీయూపీఎస్, ఎంపీ హెచ్‌ఎస్, ఆర్బీఎస్, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 74,626 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ 240, ఎల్‌కేజీలో 435 మంది, యూకేజీలో 670 మంది, 1వ తరగతిలో 7,066 మంది, 2వ తరగతిలో 6,844 మంది, మూడో తరగతిలో 6,490 మంది, 4వ తరగతిలో 7,569, 5వ తరగతిలో 7,333 మంది, 6వ తరగతిలో 7,913 మంది, 7వ తరగతిలో 7,718 మంది, 8 వతరగతిలో 7,842 మంది, 9వ తరగతిలో 7,548 మంది, 10వ తరగతిలో 6,908 మంది ఉన్నారు. మండలాల్లో చూస్తే బోయినపల్లిలో 2,708 మంది, చందుర్తి 3,048 మంది, ఇల్లంతకుంటలో 4,686 మంది, గంభీరావుపేట 5,701 మంది, కోనరావుపేట 4,533 మంది, ముస్తాబాద్‌లో 5,479 మంది, రుద్రంగిలో 2,622 మంది, సిరిసిల్లలో 16,457 మంది, తంగళ్లపల్లిలో 6,333 మంది, వీర్నపల్లిలో 1,455 మంది, వేములవాడ 12,750 మంది, వేములవాడరూరల్ 1,690 మంది, ఎల్లారెడ్డిపేట 7,169 మంది విద్యార్థులు ఉన్నారు. ఈనెల 24న ప్రారంభమయ్యే వేసవి సెలవుల తరువాత జూన్ 12న బడులు తిరిగి ప్రారంభం కానున్నాయి. దాదాపు నెల రోజుల పాటు వీరి అల్లరి తట్టుకోవడానికి తల్లిదండ్రులు ఆటవిడుపును అందిస్తున్నారు. తల్లిదండ్రులు రకరకాలైన ఆటవస్తువులను కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు కూడా సీజన్ బట్టి కొత్తకొత్త రకాల ఆట వస్తువులను తీసుకొచ్చారు. ఈసారి పిల్లలు ఎలక్ట్రానిక్‌కు సంబంధించిన గేమ్‌లను కొనుగోలు చేస్తున్నారు. చిన్నపిల్లలకు ఆటలతో పాటు మేధస్సుకు పదును పెట్టే బిజినెస్ గేమ్స్, వీడియో గేమ్స్‌లపై ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు స్విమ్మింగ్, స్కేటింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి శిబిరాలు కూడా వెలిశాయి. హ్యాండ్‌బాల్, చెస్ క్రీడలను కూడా విద్యార్థులు ఇష్టపడుతున్నారు. క్రికెట్, షటిల్స్ బ్యాట్ల అమ్మకాలు కూడా జోరుగానే ఉన్నాయి. పిల్లలందరూ ఒకచోట చేరి క్యారంలాంటి ఆటలే కాకుండా పాత కాలపు పచ్చీస్, కైలాసం, ఆటలు ఆడుతున్నారు. వీటికనుగుణంగానే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆట సామగ్రి 30 శాతం పెరిగింది. క్యారంబోర్డులు రూ 250 నుంచి రూ 1800, షటిల్‌బ్యాట్లు రూ 100 నుంచి రూ 550, బిజినెస్ గేమ్‌లు రూ 100 నుంచి రూ 200, చెస్‌బోర్డు, కాయిన్‌లు రూ 50 నుంచి రూ 1500 వరకు, టెన్నికాయిట్ రూ 30 నుంచి రూ 80, టీవీ విడియోగేమ్స్ రూ 400 నుంచి రూ 600వరకు, ఇంగ్లీష్ లర్నింగ్ గేమ్స్ రూ 600, ప్లేస్టేషన్‌లు రూ.12 వేలు, తంబోలా రూ 100, ఎలక్ట్రికల్ ఇతర గేమ్‌లు కూడా రూ 1200 వరకు లభిస్తున్నాయి.

**అనుబంధాలను పెంచనున్న సెలవులు**

యాంత్రిక జీవితంలో పట్టణాలకే పరిమితమైన పెద్దలతో పాటు పిల్లలు గ్రామాల్లో ఉండే అమ్మమ్మలు, నాన్నమ్మలతో గడిపే సమయమే దొరకదు. శుభాకార్యాల సమయంలోనూ, పండుగల సందర్భంగా కలవడమే ఉంటుంది. ఒకటిరెండు రోజులకు మించి పిల్లలు ఊళ్లలో గడిపే అవకాశం ఉండదు. వేసవి సెలవులు వచ్చాయంటే పిల్లలు ఎంచక్కా గ్రామాల్లో ఉండే అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఇళ్లకు వెళ్లవచ్చని భావిస్తారు. అక్కడ ఉండే రకరకాల బంధువులు, వారి పిల్లలతో కలిసి గడుపుతారు. వివిధ రకాల వ్యక్తులు, పిల్లలు, మాటతీరు, వ్యవహారశైలి, భావోద్వేగాలు, సాంఘిక శైలి కూడా తెలుసుకునే అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని సంప్రాదాయ ఆటలపై కూడా అసక్తి పెరుగుతుంది.

**విహార యాత్రలకు ఏర్పాట్లు..**

వేసవిలో మరికొందరు విహార యాత్రలు వెళ్లడానికి టూర్ ప్లాన్‌లు చేసుకుంటారు. పిల్లలకు సెలవులు కావడంతో కొందరు తీర్థయాత్రలకు వెళ్లి మొక్కులు తీర్చుకుంటే మరికొందరు ఊటీ, కులుమనాలి, గోవా, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకుంటారు. కొత్త ప్రదేశాలకు వెళ్లడం ద్వారా సృజనాత్మకతకు పెరుగుతుందని భావిస్తారు.

**వేసవిలోనూ జాగ్రత్తలు..**

వేసవిలో పిల్లలపై జాగ్రత్తలు వహించాలి. భగ్గుమంటున్న ఎండలు పిల్లలను అస్వస్థతకు గురిచేస్తాయి. ప్రధానంగా మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండలో తిరగడం వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. వేసవిలో ఎక్కువగా చెరువులు, వాగులు, బావుల వద్దకు ఈతకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. ఈతలో అనుభవం లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతారు. పిల్లలు సెల్‌ఫోన్, సినిమాలు చూడడం, గేమ్స్ అడడంపై కాకుండా నాలెడ్జ్ పెంచుకునే విధంగా జనరల్ నాలెడ్జ్, స్టోరీ బుక్స్ చదివే విధంగా ఆసక్తి పెంచాలి. పాజిటివ్ థింకింగ్, మెడిటేషన్, యోగాపై ఆసక్తి పెంచాలని సూచిస్తున్నారు.

## మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఇచ్చిన హామీల అమలు చేసేందుకు కృషి**

**దుష్ప్రచారాలను నమ్మకండి**

**ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**




**గోదావరిఖని , ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)**
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు.బుధవారం గోదావరిఖని భాస్కరరావు భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలను వేగవంతం చేస్తోందని ఆరోపించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్ లుగా విభజించి,కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని రాజకుమార్ మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి పేద ప్రజల కడుపు కొట్టి కార్పొరేట్ కంపేనీల కు దోచి పెడుతుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సమ్మె చేపట్టాలని అన్ని కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు నిర్ణయించినట్లు తెలిపారు.కొత్త గనులు,సంస్థ పరిరక్షణ,కార్మిక హక్కుల సాధన,యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం జరిగే ఈ సమ్మెలో సింగరేణి కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రాజకుమార్ కోరారు.సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం తో స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కొన్ని కార్మిక సంఘాలు తామే సాధించామని దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని కార్మికులు నమ్మొద్దని,ఎవరు ప్రభుత్వం తో మాట్లడడం లేదని,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం యాజమాన్యం తో మాట్లాడుతుందన్నారు.అలవెన్సులపై ఆదాయపు పన్ను ను మినహాయింపు కోసం కమిటీ వేసిందని,ఆ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందనిన్నారు.కార్మికుల పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు సిబిఎస్ఇ సిలబస్ ను ప్రవేశ పెట్టేందుకు యాజమాన్యం అంగీకరించిందని అందులో భాగంగా యైటింక్లయిన్ కాలనీ లో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి లో ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. మాట్లాడుతూ కొంత మంది సింగరేణి అధికారులు గత ప్రభుత్వం లో అనుసరిస్తున్న విధానాలను అమలు చేసి కార్మికుల ను ఇబ్బందులకు గురి చేస్తూ ఏఐటియుసి ని బదానం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.కార్మికుల సంక్షేమం,సంస్థ పరిరక్షణ కోసం అధికారులు కృషి చేయాలని,కార్మికులు,అధికారులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏదైనా తప్పు జరిగితే కంపేనీ నిబంధనలు పాటించి చర్యలు తీసుకోవాలని,తప్పు చేయకున్నా వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు.ఈ విధానం మానుకోవాలని ఆయన హితవు పలికారు.కావాలని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి,కే.స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి అరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీనివాస్,కే.కనక రాజు,ఎం.ఎ.గౌస్,దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.